



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## గుంటూరు పల్నాడు

శనివారం 10 మే 2025 - పేజీలు 8



## బొల్లాపల్లిలో రేషన్ మాఫియాకు

# రెవెన్యూ అండ.. దండ..!

- ఏ మాత్రం పట్టించుకోని తహశీల్దార్
- అనేక గ్రామాల్లో అందని బియ్యం
- ఉన్నతాధికారులను తప్పుడు నివేదికతో తప్పు దారి పట్టిస్తున్న రెవెన్యూ
- కార్డుదారుల సమస్యలు పట్టించుకోని తహశీల్దార్
- తహశీల్దార్ తీరుపై కూటమిన్ నేతలు ఆగ్రహం
- అవినీతి అడ్డాగా మారిన బొల్లాపల్లి రెవెన్యూ ఆఫీస్




**బొల్లాపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. అధికారుల కళ్ళ ముందే చౌక బియ్యాన్ని వైసిపి సానుభూతి డీలర్లు యదేచ్ఛగా. అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నా అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారు. వందల క్వింటాళ్ల బియ్యాన్ని వక్రమార్గంలో తరలించి అమ్ముకుంటున్న ఎం ఆర్ ఓ మొదలు అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. డీలర్ల దగ్గర బియ్యం మాఫియా దగ్గర డబ్బులు గుంజి అక్రమార్కుల వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇంకా ఎమ్మార్వో కార్యాలయంలో తిష్ట వేసిన అధికారులకు వైసీపీ నేతల అరాచకపు వాసనను వదిలించుకున్నట్టుగా లేరు. ఈ మండలంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం గోల్ మాల్ అవుతున్నాయి. బియ్యం ఇవ్వటం లేదని కార్డుదారులు ప్రశ్నిస్తే ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఎలాంటి సమాధానం లేదు. బియ్యాన్ని అక్రమంగా తరలించి కొంతమంది డీలర్లు మండలంలో సొమ్ము చేసుకుంటున్నా స్టాక్ రిజిస్టర్ లను రెవెన్యూ అధికారులు ఏమాత్రం పరిశీలించడం లేదు. పరిశీలించిన తప్పుడు రిపోర్టులతో ప్రభుత్వాన్ని రెవెన్యూ సిబ్బంది తప్పు దోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.**

**- వినుకొండ, మేజర్ న్యూస్**

బొల్లొపల్లి మండలం లో వైసీపీ రేషన్ డీలర్స్ కి అండగా ఉంటున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పేదలకు పంపిణి చేయాల్సిన రేషన్ బియ్యాని వందల క్వింటాళ్ల బియ్యం బ్లాక్ మార్కెట్కు తరలించి అమ్ముకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున అరాచకాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్ల పైన ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. అంతేకాక అక్రమార్కులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారు. భీమ్ అక్రమంగా తరలిస్తున్న డీలర్లకు నిస్సిగ్గుగా రెవెన్యూ సిబ్బంది మద్దతు ఇస్తోందంటే రేషన్ మాఫియా ఈ మండలంలో ఎలా చెలరేగిపోతుందో అర్థం చేసుకోవచ్చు. స్థానిక మండల రెవెన్యూ అధికారి అక్రమార్కులకు అండగా ఉంటున్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక మండల ఎమ్మార్వో , వైసీపీ రేషన్ డీలర్లు. కలసి పెద్ద









## వృద్ధురాలి ప్రేమకు ముగ్ధులైన డిప్యూటీ సీఎం పవన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విజయాన్ని కాంక్షిస్తూ వేగులమ్మ అమ్మవారికి మొక్కులు మొక్కి... తన పింఛను సొమ్ముతో మొక్కులు చెల్లించారు పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన వృద్ధురాలు పోతుల పేరంటాలు. తన. పింఛను సొమ్ము దాచుకొని అమ్మవారికి రూ.27వేల విలువైన గరట చేయించి ఇచ్చారు. ఈ

- **తన విజయం కోసం మొక్కులు చెల్లించిన పోతుల పేరంటాలు గారితో కలసి భోజనం**
- **పవన్ విజయం కాంక్షిస్తూ వేగులమ్మకు మొక్కిన పేరంటాలు**
- **పింఛన్ సొమ్ముతో మొక్కులు చెల్లింపు**

విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ పేరంటాలుని శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని ఆమెతో ముచ్చటించారు. తనపై చూపిన మమకారానికి ముగ్ధులయ్యారు. పేరంటాలుతో కలసి భోజనం చేశారు. ఆత్మీయంగా పలు కరిస్తూ స్వయంగా భోజనం వడ్డించారు. చీరను బహూకరించారు. పింఛ ను సొమ్ముతో మొక్కులు చెల్లించిన విషయం తెలుసుకుని ఆర్థిక సాయం అందించారు. తిరుగు ప్రయాణానికి ఏర్పాటు చేసిన వాహనం వరకు స్వయంగా వచ్చి మరీ సాగనంపారు.

## ఉగ్రవాద చర్యలను ముస్లిం సమాజం సహించదు

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో ముస్లిం సమాజం సహించబోదని, కేవలం మానవత్వమే మతమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్ లో ఉగ్రవాదులు జరిపిన దాడిని ప్రపంచం యావత్తు తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. ఉగ్రవాదులపై భారత్ తీసుకుంటున్న నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఖురాన్‌లో తెలిపిన విధంగా మానవత్వమే హితమని స్పష్టం చేశారు. పెహల్గాంలో పేరు అడిగి మరీ కాల్పులు జరపడం కుల మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ఉగ్రవాదులు చేసిన పిరికిపంద చర్య అని వ్యాఖ్యానించారు. ఇలాంటి నీచమైన దుశ్చర్యలను ముస్లింలు ఎన్నటికీ సహించబోరని ఉద్ఘాటించారు. దేశ రక్షణలో జవాన్ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ఎమ్మెల్యే తీవ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జవాన్ కుటుంబానికి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పెట్లూరివారిపాలెంలో బస్ షెల్టర్ ప్రారంభం



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలో నూతనంగా బస్సు షెల్టర్ నిర్మించారు. గ్రామానికి చెందిన మండవ సత్యనారాయణ ధర్మపత్ని వెంకట కోటమ్మ జ్ఞాపకార్థం మండవ వెంకటేశ్వరరావు రూ.6లక్షల సొంత నిధులతో ప్రయాణికుల విశ్రాంతి షెల్టర్ ఏర్పాటు చేశారు. శుక్రవారం షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. తొలుత ఎంపీ, ఎమ్మెల్యేలకు మేళతాళాలు మధ్య ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి బస్సు షెల్టర్ ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు, ప్రయాణికులు విశ్రాంతి షెల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వీరప్పయ్య, రవికుమార్, నాగేశ్వరరావు, పెద్దారావు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఈనెల 20వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెను ఉద్యోగులు, కార్మి కులు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరు తూ ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ప్రకాష్ నగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు, సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐటియుసి కంచర్ల కాశయ్య, ఐ ఎన్ టి యు సి దర్శనపు సామేలు, వైయస్సార్ టి యు ఆర్ శ్రీనివాసరాజు, ఐ ఎఫ్ టి యు కే ఆదినారాయణ, ఏఐఎఫ్టియు చెన్నయ్య తదితరులు మాట్లాడుతూ పోరాడి సాధించుకుందాం ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుషత్వంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. 20వ తేదీ జరిగే సమయంలో ఆటో, భవన నిర్మాణం, ఆశ, మున్సిపల్, ఏ సి సి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వివిధ రంగాల్లో పనిచే స్తున్న కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, టి వెంకటయ్య, కే స్టీవెన్, బి సూరి, బి అంకయ్య, భాష, సతీష్, సంతోషం, కొండయ్య, సుజాత, కే బాబురావు, ఈ నరసింహారావు, కామాక్షి, నవనీతం, కమల, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతలపై వినియోగదారులకు, వర్తకులకు అవగాహన



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** నరసరావుపేట లో తూనికలు కొలతలు శాఖ పల్నాడు జిల్లా ఆధ్వర్యం లో పట్టణంలోని రైతు డీమార్ట్ లో వినియోగదారులకు మరియు వర్తకులకు లీగల్ మెట్రోలజీ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ పల్నాడు జిల్లా ఇన్స్పెక్టర్ డి.శివశంకర్ మాట్లాడుతూ వినియోగదారులు నిత్యవసర సరుకులు కొనుగోలు చేసినప్పుడు వారికి ఖచ్చితమైన తూకం ప్రకారం విక్రయించాలని, అందుకు వాడే కాటాలను ప్రతి సంవత్సరం లీగల్ మెట్రాలజీ వారి స్టాంపింగ్ కు పంపించి తప్పనిసరిగా రసీదు పొందాలని తెలిపారు. పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ డీమార్ట్ సిబ్బంది వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారిపై దురుసుగా ప్రవర్తించరాదని తెలిపారు. అలాగే వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన తూకం అడిగే హక్కు వినియోగదారునికి ఉందని, తూకాలలో తక్కువ గనక ఉంటే నేషనల్ కన్స్యూమర్స్ హెల్ప్ లైన్ నంబర్ 1915 కి లేదాసంబంధిత అధికారులకు లేదా వినియోగదాల సంఘ ప్రతినిధులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలాగే ప్యాక్ చేసిన వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు వాటి పై ప్యాకెడ్ కమెడిటీస్ రూల్స్ ప్రకారం ముద్రలు సక్రమంగా వున్నది లేనిది, తయారీ తేదీ, గడువు ముగియు తేదీ, తయారీదారుని పూర్తి చిరునామా, కస్టమర్ కేర్ నంబర్, ఎం.ఆర్.పి. మొదలగునవి సక్రమంగా ముంద్రించినది లేనిది తనిఖీ చేసి కొనుగోలు చేయాలన్నారు. బస్తాలు కొనుగోలు చేయనప్పుడు బస్తాపై ముద్రించి వున్న బరువుతో సరిపో తుందో లేదో తనిఖీ చేయాలన్నారు. తూనికలలో తేడా వున్న 1915 కి గాని, సంబంధిత అధికారులకు గాని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యనిర్వహణా కార్యదర్శి కే.కిరణ్ కుమార్, డీమార్ట్ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని మున్సిపల్ కార్మికుల నిరసన




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** కార్మికుల మెడకు ఉరి తాళ్లుగా మారే లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో పని విరామ సమయంలో మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ కార్మికులకు ఉరి తాళ్లుగా మారే లేబర్ కోడ్ లను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ల మెప్పు కోసమే లేబర్ కోడ్ లను తెచ్చారని, కార్మిక వర్గ సమరశీల పోరాటాలు, సమ్మెల వల్లనే లేబర్ కోడ్ లను అడ్డుకోవచ్చు నన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు, రైతులు, కూలీలకు వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఎన్నో త్యాగాలు చేసి, ప్రాణాలను సైతం బలిదానం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసేందుకు ప్రయత్నిస్తే కార్మికులు చూస్తూ ఊరుకోరని, తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఆదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ల మెప్పుకోసమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడలు తీసుకువచ్చి, కార్మికులను బానిసలుగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను, లేబర్ కోడ్ లను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.బాబు, ఓ.రామారావు, టి.ఆదిలక్ష్మి, కే.కోటేశ్వరి, ఎం పార్వతి, ఎన్ దివ్య, ఎస్కే సుభాని, టి తిరుమలేష్ , అంకమ్మరావు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపుల్లా రెడ్డి గూడెంనందు కార్డెన్ సెర్చ్ : ఎస్పీ కంచి శ్రీనివాసరావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** తెల్లవారుజామున పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం (కొత్తపుల్లారెడ్డి గూడెం) గ్రామం నందు ఫ్యాక్షన్ గ్రామ నేపథ్యంలో కార్డెన్ & సెర్చ్ నిర్వహించిన పోలీసులు.గురజాల ఇంచార్జి డి.ఎస్.పి అయిన సత్తెనపల్లి డిఎస్పి హనుమంతరావు ఆధ్వర్యంలో గురజాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల లోని సిబ్బందితో కలిసి వెల్దుర్తి మండలం కె.పి గూడెం లో ఈరోజు ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన ధ్రువీకరణ లేని 25 మోటార్ సైకిల్లు,06 కత్తులు, 08 గొడ్డళ్లు, 12 గడ్డ పలుగులు, 02 బరిసలను పోలీసులు గుర్తించారు .కె.పి గూడెం గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా శ్రీ ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ %ు% సెర్చ్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తున్నట్లు డిఎస్పీ హనుమంతరావు తెలిపారు.ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నందు డీఎస్పీ హనుమంతరావు మాచర్ల రూరల్ సిఐ నఫీజ్ భాషా ,కారంపూడి సి.ఐ టీవీ.శ్రీనివాస రావు వెల్దుర్తి ఎస్ఐ షేక్ సమందర్ వలి, నాగార్జునసాగర్ ఎస్ఐ మహమ్మద్ షఫీ మరియు ఇతర పోలీస్ స్టేషన్ ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ తో ఇంటింటికీ సోలార్ వెలుగులు : చీఫ్ విప్ జీవి ఆంజనేయులు




**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పించి వినుకొండ నియోజకవర్గంలో ప్రతి ఇంటినీ సోలార్ వెలుగులతో నింపాలని రాష్ట్ర శాసన సభ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. గ్రామ గ్రామాన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కూటమి పార్టీల కార్యకర్తలు సైతం సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలన్నారు. సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకుంటే 20 ఏళ్ల వరకూ నిర్వహణ సమస్యలు లేకుండా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని, మిగులు విద్యుత్ ను ప్రభుత్వానికి అమ్మడం ద్వారా ఆదాయం కూడా సంపాదించవచ్చున్నారు. వినుకొండ నగరవనంలో పచ్చదనం పెంపొందించడం, నియోజక వర్గం కేంద్రం నలువైపులా గ్రామాలకు రోడ్ల అభివృద్ధి, 17 గ్రామాలకు సురక్షిత నీరు అందించే పథకం పునరుద్ధరణ, అటవీ ప్రాంతాల్లోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక వై కన్వెన్షన్ హాలు నందు వినుకొండ నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, డీఎఫ్వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అటవీ శాఖ, దేవాదాయ శాఖ, పంచాయతీ రాజ్, రోడ్లు %ు% భవనాలు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ శాఖ, డ్వామా తదితర శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ 2014–19 కాలంలో పంచాయతీ రాజ్ శాఖలో పనులకు సంబంధించిన నిధుల విడుదలపై నెలరోజుల్లోగా స్పష్టత వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు పీఎం కిసాన్ పథకం అందించడంలో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలన్నారు. వేసవిలో అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించి ప్రజలకు తాగు నీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సమావేశంలో చర్చించిన నియోజక వర్గ సమస్యలను తర్వాతి నియోజకవర్గ స్థాయి సమావేశం నాటికి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

# క్రీడా రంగానికి ఉజ్వల భవిష్యత్తు

- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- బీఆర్ స్టేడియంలో రూ.1.60 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- క్రీడా రంగాన్ని మరింత ప్రోత్సహిస్తామన్న ఎమ్మెల్యే



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం క్రీడా వికాసానికి కృషి చేస్తోందని, గుంటూరులో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముందడుగు వేశామని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో బ్రహ్మానంద రెడ్డి స్టేడియం ప్రహరీలు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. రూ.80 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.80 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నారు. తొలుత స్టేడియంలో పరిసరాలను పరిశీలించి క్రీడాకారులను అనువైన విధంగా స్టేడియాన్ని ఎలా మార్చాలి? ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలి ? వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటా 3 శాతానికి పెంచారని, ఇది క్రీడాకారుల ఉజ్వల భవితను పునాదిగా మారుతుందని ఎమ్మెల్యే నసీర్ స్పష్టం చేశారు. గత ఐదేళ్ల కాలంలో ఆడుదాం ఆంధ్ర వంటి నిరుపయోగమైన కార్యక్రమాలతో క్రీడ రంగాన్ని నాశనం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులను మంచి రోజులు వచ్చాయని, బీఆర్ స్టేడియం అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంత క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. బీఆర్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంపుల ద్వారా క్రీడల్లో శిక్షణ అందిస్తున్నారని, వీటిని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ మీరావాలి, ఎల్లవుల అశోక్, చిష్టి, జాగర్లమూడి శ్రీనివాసరావు, పటాన్ జమీర్, రియాజ్, డిఎస్‌డిఓ నరసింహారెడ్డి, యిర్రి సాయి, సలీం, హఫీజ్, కొండపు శేఖర్ బాబు, జానీ, ఎర్ర గోపి నాగేశ్వరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను వ్యతిరేకించాలి : జిల్లా బాలికల రక్షణ అధికారి శౌరి రాజు




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని 25 వ వార్డులో ఉన్న 11 నుండి 18 సంవత్సరాల ఆడపిల్లలకు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (జమున స్కూల్) నందు బాల్య వివాహాల నిరోధక చట్టాల గురించి ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వలన కలిగే ఇబ్బందులు, అనారోగ్య పరిస్థితులు గురించి వివరంగా సదస్సుకు హాజరైన కిశోర బాలికలకు వివరించడం జరిగింది. బాల్య వివాహాలు జరిగితే లేదా జరుగుతున్నప్పుడు ఆ సమాచారాన్ని చైల్డ్ మ్యారేజ్ కమిటీ వారికి, చైల్డ్ కేర్ నెంబర్-1098 కి, ఎమర్జెన్సీ నెంబర్-100 కి సమాచారం అందించవలసిందిగా తెలియజేశారు. ఈ కిషోరి వికాసం కార్యక్రమంలో (డిసిపిఓ) జిల్లా బాలికల రక్షణ అధికారి డి శౌరి రాజు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరిముల్లా, ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్లు టీ ప్రసన్నకుమారి, కోటేశ్వరి, కిషోరి వికాసం ఏఎన్ఎం పి శివపార్వతి, అంగన్వాడీ టీచర్స్ ఎస్ కె హసీనా, ఎస్ కె పీర్ మహబూబ్బి, పి రత్నకుమారి, మహిళా పోలీస్ సిహెచ్ ఉదయ దీపిక, మెప్మా ఆర్పి ఎం కోటేశ్వరి,ఆశా వర్కర్ ఎస్ కె బీబీ జాన్, ఈ కిషోరి వికాసం అనే కార్యక్రమం 11 నుండి 18 సంవత్సరాలలోపు బాలికలకు (సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్) మే 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు మొత్తం 10 సెషన్లలో నిర్వహించేలా ఏర్పాటు చేశారని తెలిపారు. ఒక్కొక్క సెషన్ లో ఒక్కొక్క థీమ్ గురించి బాలికలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం, ప్రతి శుక్రవారం రోజు అంగన్వాడి స్కూల్స్ లో మే రెండవ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహిస్తుంటామని తెలిపారు.

## చేనేత కార్మికుల ఉచిత కరెంటు అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** చేనేత కార్మికులకు ప్రభుత్వం ఉచిత కరెంటు అమలుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఆగస్టు చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చారని తెలిపారు. హామీ ఇవ్వడమే గాని అమలకు నోచుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులు ఆందోళన చేసిన ఫలితంగా ఈ సంవత్సరం మార్చి 26వ తేదీన జీవో ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. జీవో ఇచ్చారు గాని రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అధికారులకు ఎలాంటి జీవో రాలేదని అన్నారు. దీనివలన దరఖాస్తు చేసుకున్న వారందరికీ అధికారులు ప్రభుత్వ పరంగా మాకు ఎలాంటి సమాచారం లేదని అందువలన అమలు చేయలేమని చెబుతున్నారని బాలకృష్ణ పేర్కొన్నారు. జీఎస్టీ రియంబర్స్మెంట్ లేదని లేదని అన్నారు. అనేక పర్యాయములు అధికారులకు, మంత్రి సవితకు వినతి పత్రాలు అందజేయడం కూడా జరిగిందని అన్నారు.మగ్గం నేసే ప్రతి చేనేత కార్మికుడికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కార్యాలయాలకు ప్రభుత్వం ఆర్డర్ విడుదల చేయాలని కోరారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల బీమా



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** గత మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకానికి చెందిన టీడీపీ కార్యకర్త కేశనం కోటేశ్వరరావు కుటుంబానికి రూ.5లక్షల బీమా చెక్కును గురువారం గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి లు పార్టీ నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపేట వేస్తున్నారని కొనియాడారు. కష్ట కాలంలో తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరిబాబు, షేక్ నజీర్, పలగాని నాగబాబు, ఆకురతి సాంబశివరావు, చాగళ్ళమూడి నరేంద్ర, ఆరాధ్యుల నాగేశ్వరావు, మల్లవరపు కోటేశ్వరరావు, గడ్డిపాటి గౌతం, మంచా గిరి, పంచమూర్తి కనకరాజు, పంచమూర్తి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళగిరి పట్టణంలోని వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు అదేవిధంగా పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలు, సినిమా హాళ్ళు, బ్యాంకులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ వివిధ కార్మిక సంఘాల నాయకులు సమ్మె నోటీసులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యానారాయణ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వై కమలాకర్, బాలాజీ, ఐఎఫ్టియు(న్యూ)నాయకులు కొరపాటి కోటేశ్వరరావు, వైయస్సార్ టి యు సి నాయకులు రత్నాకరం శ్రీనివాసరాజు, దేవిరెడ్డి అమరేశ్వర రావు, నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి సెలవులు రద్దు : కమిషనర్ శ్రీధర్

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డిసాస్టర్ మేనేజ్మెంటు - రానున్న 5 రోజులు మన రాష్ట్రంలో విపరీతమైన ఈ దురు గాలులు, వర్షాలు ఉన్నందున ఎవరికీ సెలవులు మంజూరు చేయబడవు. అదేవిధంగా ఎవరు కూడా హెడ్ క్వార్టర్ దాటి వెళ్ళకూడదు. ఎగ్జిక్యూటివ్ అధికారి వారి అనుమతి లేనిదే వెళ్లరాదు. భారీ వర్షాలు కారణంగా ప్రతిరోజూ తమ వార్డులో శానిటేషన్ ప్రతి రోజూ మోనిటరింగ్ చేయాలి. అదే విధంగా డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ప్రాబ్లం లేకుండా చూడవలెను. ఇందులో తమకు ఎటువంటి సమస్య తలెత్తిన ఎగ్జిక్యూటివ్ అధికారి వారికి తెలుప వలెను.సదరు విషయంపై అలసత్వం వహించినా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడును.

## బొల్లాపల్లిలో రేషన్ మాఫియాకు రెవెన్యూ అండ... దండ..!

(మొదటి పేజీ తరువాయి)

మొత్తంలో ఈ బియ్యాన్ని మాఫీ చేస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. పేదలకందాల్సిన రేషన్ బియ్యాన్ని ఇలా అక్రమంగా తరలిస్తుంటే ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు? అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారా? వాళ్ల మీద ఎందుకు యాక్షన్ తీసుకోవటం లేదనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. స్టాక్ వెరిఫికేషన్ వలన కొన్ని గ్రామ లలో రేషన్ షాప్ లకి పూర్తిగా రేషన్ రావడం లేదని మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలు దీంతో ఎక్కువ మంది రేషన్ కార్డుదారులు బియ్యం కోసం డీలర్లను నిలదీసినా ప్రయోజనం దక్కటం లేదు. దీంతో మండలంలోని చాలా గ్రామాల్లో ప్రజలకు సక్రమంగా రేషన్ అందటం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. రేషన్ విషయం పైన స్థానిక ఎమ్మార్వో ని కూటమి ప్రభుత్వ నాయకులు , గ్రామ ప్రజలు ఎమ్మార్వో ని ప్రశ్నించగా ఎమ్మార్వో నిర్లక్ష్య ధోరణితో. సమాధానం చెబుతున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. చూద్దాం,, చేద్దాం.. విచారిద్దాం.. ఏం జరుగుతుందో కనుక్కుందాం అనే మాటలు చెప్పి తప్పుకుంటున్నాడు. దీనిని బట్టి చూస్తే ఎమ్మార్వో ఎంత నిర్లక్ష్యంగా ఉన్నాడో తెలుస్తోంది. ఎమ్మార్వో తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో ఒక గ్రామంలో రేషన్ బియ్యం మొత్తం ఉన్న స్టాక్ ని బ్లాక్ లో అమ్ముకుంటున్నారని ఒక వైసీపీ నాయకుడు తప్పుడు ఆరోపణలు చేయడంతో ఆ గ్రామానికి చెందినన కూటమి ప్రభుత్వ టిడిపి నాయకులు గ్రామానికి చెందిన పెద్దలతో కలిసి ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి ఎమ్మార్వో ను కలవగా మీ దగ్గర స్టాక్ మొత్తం బాగానే ఉంది మీరు ఎలాంటి తప్పు చేయలేదు . అంటూ కితాబ్ ఇచ్చారు.వైసీపీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ఎంక్వయిరీ చేసి చెప్పారు. ఈ విషయం రాతపూర్వకంగా కావాలని గ్రామస్తులు అడిగారు. మా మీద తప్పుడు ఆరోపణలు చేసిన వాళ్లపైన మీరు తక్షణమే చర్యలు తీసుకోవాలని సదరు టిడిపి నాయకులు ఎమ్మార్వో ని డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేసిన వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండా వైసీపీ రేషన్ డీలర్లకు ఎమ్మార్వో కొమ్ము కాస్తున్నారని కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు. ఇలా తప్పు చేసిన వైసీపీ డీలర్ల పైన కేసు నమోదు చేయాలని కోరుతున్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఎమ్మార్వో వ్యవహరిస్తున్నారని తెదేపా నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక రెవిన్యూ అధికారి ప్రవర్తన కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రవర్తిస్తున్నారని కూటమి నాయకులు చెప్పకనే చెబుతున్నారు. ఇదేవిధంగా చూసుకుంటే గతంలో ఒక టీడీపీ కార్యకర్త సదరు ఎమ్మార్వో ని కలవగా ఆ కార్యకర్త తన పొలానికి సంబంధించి ఒక అర్జీనివ్వగా దానిమీద ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆ కార్యకర్త ఐటీ మంత్రి. నారా లోకేష్ ని కలువగా లోకేష్ ఆ రైతు సమస్యను పరిశీలించి ఆ రైతుకు న్యాయం చేయాలని అధికారులు ద్వారా ఎంఆర్ఓ. కు తెలిపారు సదరు రైతు మనసతి రోజు ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లి ఎమ్మార్వో ని కలవగా ఎమ్మార్వో కోపంతో నాకు అధికారులు చేత చెప్పిస్తావా నేను నీ పని చేయను అంటూ ఆగ్రహించారు. ఇలా అనేక అక్రమాలకు పాల్పడుతున్న బొల్లాపల్లి తాసిల్దార్ పై చర్య తీసుకోవాలని స్థానిక ప్రజానీకం కోరుతోంది.

# కార్యకర్తల సంక్షేమమే టిడిపి ధ్యేయం

## - ఎమ్మెల్యే జూలకంటి



వెల్దుర్తి, మేజర్ న్యూస్ : కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.దుర్గి మండలం, ఓబులేసునిపల్లె గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు కొమ్ము కిషోర్ తండ్రి కొమ్ము అబ్రాహాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.., పార్టీ సభ్యత్వం తీసుకున్న నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి రూ. 5 లక్షల ప్రమాద భీమా చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వ ప్రమాద భీమా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు అండగా నిలిచేందుకు అధినేత చంద్రబాబు నాయుడు వినూత్న సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లింగా రమేష్, దుర్గి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులు వినియోగించుకోవాలి

## ఎం ఏ ఓ పి .శిరీష.



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం లోని రైతు సోదరులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులు వినియోగించు కోవాలని దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి పి. శిరీష కోరారు .అన్నదాత సుఖీభవ పథకం కింద 20 25- 20 26 ఏడాదికి సంబంధించి 14 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ,సొంత పొలం కలిగిన రైతులు.రైతు సేవా కేంద్రంలో 1బి. పాస్ బుక్కు ఆధార్ కార్డుతో నమోదు చేసుకోవాలని శిరీష తెలిపారు. భూసార పరీక్ష కొరకు మండలంలో మట్టి నమూనాను సేకరించడం జరుగుతుందన్నారు. దీనివలన భూమి యొక్క లవణ పరిమాణం, సేంద్రియ కర్బనం ,లభ్య నత్రజని, భాస్వరం, పొటాషియం స్థాయిలు తెలుస్తుందన్నారు .నేలను బట్టి ఎరువుల వాడకాన్ని పెంచితే అధిక దిగుబడి పొందవచ్చునని శిరీష తెలిపారు. నేలలో లభ్యమయ్యే పోషకాలను బట్టి రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చునని, తద్వారా డబ్బును ఆదా చేసుకోవచ్చని వ్యవసాయ అధికారి పి. శిరీష అన్నారు .ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ. కె రమేష్ బాబు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం ఎమ్మెల్యే డా. చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్ :- నరసరావుపేట పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజావేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు నియోజకవర్గంలోని ప్రజల వద్ద నుండి వినతి పత్రాలను అందు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు ప్రజల సమస్యలు తెలుసుకొనుటకు ప్రజా వేదిక నిర్వహిస్తున్నా మని ప్రజా వద్ద నుండి పెద్ద ఎత్తున వినతి పత్రాలు వస్తున్నాయని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు. వచ్చే నెల నుండి కొత్త పెన్షన్ రేషన్ కార్డులు అందిస్తామని రైతులకు 20.000/- రూపాయల ఆర్థిక సహాయం స్కూల్ వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 15,000/- రూపాయలు అందించనున్నారని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం అందించి పక్క గృహాలు కట్టిస్తామని ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. భారతదేశం పాకిస్తాన్ మధ్యలో యుద్ధ వాతావరణం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని ప్రజలు అంత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఎమ్మెల్యే తో కలిసి ప్రజల వద్ద నుండి అర్జీలను అందుకున్నారు.

# ఇంటికో పారిశ్రామికవేత్త.. అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే లక్ష్యం: లావు, జీవీ



వినుకొండ మేజర్ న్యూస్: బొల్లాపల్లిలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి లావు, జీవీ ఆంజనేయులు శంకుస్థాపన అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి, ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం దిశగా ప్రతి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఎంఎస్ఎంఈల పార్కులు ఏర్పాటు చేస్తుందన్నారు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు. ఐదేళ్లలో 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కల్పిస్తామన్న హామీ మేరకే సీఎం చంద్రబాబు పరిశ్రమ లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నారని వారిద్దరూ తెలిపారు. ఆ పారిశ్రామిక ప్రగతిలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భారీగా అవకాశాలు కల్పిస్తున్నా రని చెప్పారు. బొల్లాపల్లిలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. మొత్తం 70 ఎకరాల్లో రూ.7 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు కానుంది. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తద్వారా వేలాదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. బొల్లాపల్లిలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కు ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని లావు శ్రీకృష్ణదేవరాయలు విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం చీఫ్ విప్ జీవీ ఆంజనే యులు మాట్లాడుతూ 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంలో భాగంగా 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు నెలకొల్పుతున్నారని, మొదటి విడతగా 1,455 ఎకరాల్లో రూ.595 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేస్తున్నారన్నారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టామని, వారికి ఎలాంటి ష్యూరిటీ లేకుండా రూ.కోటి వరకు రాయితీ రుణాలు ఇస్తోందని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు కూడా సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. పరిశ్రమల ఏర్పాటులో గత ప్రభుత్వం తెచ్చిన అర్థంలేని నిబంధనలు తొలగించి సులభంగా అనుమతులు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుక్కిదున్ని, విత్తనాలు జల్లిన ఎమ్మెల్యే జూలకంటి

## -దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతి

## -ప్రకృతి వ్యవసాయంతోనే ప్రగతి : ఎమ్మెల్యే జూలకంటి



రెంటచింతల, మేజర్ న్యూస్:

రైతాంగం ప్రకృతి వ్యవసాయంతోనే ఆర్థిక ప్రగతిని సాధించ వచ్చునని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం రెంటచింతల మండల కేంద్రం, గుంటూరు హైవే పక్కన ఓ వ్యవసాయ క్షేత్రంలో వివిధ వ్యవసాయ అనుబంధం అంశాలపై మండల వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమ్యూనిటీ మేనేజ్డ్ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, కొత్త రకం నువ్వుల పంటల సాగు, మట్టి నమూనాల సేకరణ, రైతులకు తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ చేసి.., ప్రభుత్వం అందజేస్తున్న పచ్చిరొట్టెలో 30 రకాల చిరు ధాన్యాలను పొలంలో ఎమ్మెల్యే జూలకంటి స్వయంగా రైతుగా మారి జల్లారు. అనంతరం స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన కల్పించేలా నువ్వులను సైతం పొలంలో అధికారులతో కలిసి జల్లారు. అనంతరం మట్టి సేకరణ పనులు ప్రారంభించి.., రొటేవేటర్ ద్వారా దుక్కి దున్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తుల స్టాల్ ను పరిశీలించి.., రైతులతో ముచ్చటించారు. తన ఇంటికి కావాల్సిన చిరు ధాన్యాలను కొనుగోలు చేశారు. అలాగే అర్హులైన రైతులకు తైవాన్ స్ప్రేయర్లు అందజేశారు.

**దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతి : -**

రైతు దృక్పథం మారితేనే వ్యవసాయం ఉన్నతంగా ఉంటుందని ఎమ్మెల్యే జూలకంటి సూచించారు. పంట మార్పిడి విధానం ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారుతోందని చెప్పారు. అధిక మోతాదులో ఫెర్టిలైజర్స్ వాడటం వలన పంట దిగుబడి తగ్గుతోందని, తద్వారా ఏటా రైతాంగం తీవ్ర నష్టాలను చవి చూడాల్సి వస్తోందని పేర్కొన్నారు. సెరికల్చర్, ఆక్వా, ఉద్యానవన, స్వల్పకాలిక పంటలపై రైతులు దృష్టిసారించాలని కోరారు. వ్యవసాయం భూమిలో ఒకే రకం పంట వేయకుండా మూడు నుంచి నాలుగు రకాల పంటలను విత్తుకుని అధిక లాభాలను పొందాలని వివరించారు.

**ప్రకృతి వ్యవసాయంతోనే ప్రగతి :-**

ప్రకృతి వ్యవసాయంతోనే రైతాంగం ఆర్థిక ప్రగతిని సాధించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు. సింథటిక్ పురుగు మందులు, రసాయనాలతో కూడిన ఎరువుల వాడకాన్ని రైతులు సాధ్యమైనంత వరకు తగ్గించి.., ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని కోరారు. దుక్కుల సమయంలోనే మట్టి నమూనాలు సేకరించి, వ్యవసాయశాఖ నిపుణులు సూచనలు మేరకు సహజ సిద్ధమైన ఎరువులను భూమిలో జల్లుకోవాలని సూచించారు. జీవామృతం, కషాయాలు, గో – ఆధారిత వ్యవసాయం వంటి వాటిపై రైతులకు అవగాహన పరిచేలా అధికారులు ప్రత్యేక వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏ.డీ జగధీశ్వరరెడ్డి, తహశీల్దార్ కుమారి మేరి కనకం, ఏ.ఈ బ్రహ్మారెడ్డి, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ వినోద, యూనిట్ ఇంచార్జ్ వెంకటరెడ్డి, రెంటచింతల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్ల మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్‌గా మధార్ సాహెబ్

- నెరవేరిన ముస్లిం మైనారిటీ నాయకుని ఏళ్ల నాటి కల..!
- మైనారిటీల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది.
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం.. ఉంటాం.. - ఎమ్మెల్యే జూలకంటి.

మాచర్ల, మేజర్ న్యూస్ :

మాచర్ల మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మధార్ సాహెబ్ ను కౌన్సిల్ సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో ఇప్పటి వరకు ఉన్న ఇంచార్జ్ చైర్మన్ రాజీనామాతో ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలోట వైస్ చైర్మన్ గా ఉన్న మధార్ సాహెబ్ ను ఇంచార్జ్ చైర్మన్ గా కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మధార్ సాహెబ్ ను నియో జకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, అధికారులు, స్నేహితులు,బంధువులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.



### మైనారిటీల సంక్షేమమే శిరోధార్యం..!

మైనారిటీల సంక్షేమమే తెలుగుదేశం పార్టీకి శిరోధార్యమని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. మాచర్ల మున్సిపాలిటికి ఘన చరిత్ర ఉందని.., గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు ముస్లీంలను, ముగ్గురు వైశ్యులను మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నుకున్న ఘనత తెలుగుదేశానికే దక్కుతోందని ఉద్ఘాటించారు.

### పాలన గాడిన పడింది - ఎమ్మెల్యే జూలకంటి.

గత వైసీపీ పాలనలో మాచర్ల మున్సిపాలిటీ రూ.12 కోట్ల అప్పుల్లో ఉందని ఎమ్మెల్యే జూలకంటి వివరించారు. గడిచిన పదినెలలో దాదాపు 9 కోట్ల మేరకు అప్పులు తీర్చి, రికార్డును బ్రేక్ చేసేలా పాలనను గాడిలో పెట్టారని మున్సిపల్ బాడీని, అధికారులను ఆయన అభినందించారు. ఇంకా రావాల్సిన బకాయిలను తక్షణమే వసూలు చేసి., మిగిలిన అప్పులు కూడా తీర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, అధికారులు, చైర్మన్ మధార్ సాహెబ్ కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**వినుకొండ మేజర్ న్యూస్**



వినుకొండ న్యాయవాద సంఘం వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం(మాక్స్ విజన్ డాక్టర్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి నరస రావుపేట వారి సౌజన్యంతో) మరియు కోనెక్ డయాగ్నోసిస్ వారి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ ఆరోగ్య పరీక్షా కేంద్రంను వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎం మహతి ప్రారంభించినారు. ఈ కంటి వైద్య శిబిరం లో ఉచితంగా కంటి పరీక్షలు చేసి. రాయితీపై కళ్ళజోళ్ళు ,మెడిసిన్స్ ఇవ్వడం జరుగుతుందని,ఉచిత డయాబెటిక్ ఆరోగ్య పరీక్షా కేంద్రంలో రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలియ జేశారు. న్యాయవాదులు, న్యాయ వాద గుమస్తాలు, కోర్టు సిబ్బంది, పోలీసులు, కక్షిదారులు అందరికి కంటి పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని న్యాయవాద సంఘం సభ్యులు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ నీలం శేఖర్ బాబు, ట్రెజరర్ వరగాని శివశంకర బాబు, జి వెంకటేశ్వర్లు, కే చెన్నకేశవరెడ్డి, కె ఎస్ ఎన్ వి నాయుడు, ఎన్ రమణారావు,వి అమర్ బాబు, డి నాగరాజు, ఎం మల్లికార్జున్ రెడ్డి, ఎన్ రామాంజనేయరెడ్డి, తదితర సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కనుమల చెరువులో
# కిశోరి వికాసం వేసవి శిక్షణ



బొల్లాపల్లి మేజర్ న్యూస్:- రక్తహీనత సమస్యలు రాకుండా ఉండేందుకు కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ పద్మజారాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కనుమల చెరువు అంగన్వాడీ కేంద్రం నందు కిశోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి శిక్షణ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజారాణి పాల్గొని మాట్లాడుతూ కిశోర బాలికలు వ్యక్తిగత శుభ్రత పాటించి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమం మే 2 నుంచి జూన్ 10వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిక్షణా కార్యక్రమం ప్రతి మంగళవారం శు క్రవారంజరుగుతుందన్నారు. కిశోర బాలికల సాధికారత అందరి బాధ్యత అని,బాలికలు చిన్ననాటి నుంచే దృఢంగా ఉండాలన్నారు. కిషోర బాలికలకు వ్యక్తిగత రుతు స్రావా పరిశుభ్రత లైంగిక వేధింపుల నుండి రక్షణ బాల్యవివాహాలను అరికట్టుట మానవ అక్రమ రవాణా ఆత్మరక్షణ నైపుణ్యం ఉపాధి లింగ వివక్షత గురించి విషయాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నారు నాగమల్లేశ్వరి ఆశా వర్కర్ నిర్మల గర్భిణీలు బాలింతలు , బాలికలు అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు అందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్:** ప్రభుత్వం పాడి రైతులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క పాడి రైతు సద్విని యోగం చేసుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ



రాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు తెలిపారు. బొల్లాపల్లి మండలంలోని బొల్లాపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న 50 శాతం సబ్సిడీపై రెండు టన్నుల పశువుల దాణాను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జిల్లా డిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు జిల్లా ప్రస్తుత పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే కాంతారావు చేతుల మీదగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర్నుంచి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగు తుందని ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 40 మంది లబ్ధిదారులకు 50% సబ్సిడీపై పశువుల దాణాను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొంజేటి నాగ శీను రాయల్ ,ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి శ్రీనివాసమూర్తి, గుమ్మనంపాడు పశువైద్యాధికారి డాక్టర్ బి సాల్మన్ సింగ్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కిషోరి వికాసం శిక్షణ కార్యక్రమం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:**

దుగ్గిరాల మండల పరిధిలోని కిషోరి బాలికలకు వేసవి శిక్షణ కార్యక్రమాన్ని దుగ్గిరాల బాలుర పాఠశాలలో శుక్రవారం చైల్డ్ లైన్ సూపర్వైజర్ కోటేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్. ఎన్ భవాని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 11నుండి 18 సంవత్సరాల వయసు బాలికలకు రుతుక్రమం, పరిశుభ్రత, లైంగిక విద్య, పునరుత్పత్తి ,ఆరోగ్యం ,బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ఆడపిల్లల పట్ల లింగ వివక్ష, అసమానతలు, ఉన్నత విద్య కెరియర్ మార్గదర్శకత్వం ,సైబర్ నేరాలు తదితర సమస్యల ను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. .సాధికారి త బాల్య కార్మిక వ్యవస్థ, బాలికల అక్రమ రవాణా మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ .భవాని,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, కిషోర్ బాలికలు, తదితరులు పాల్గొన్నారు..

## అన్నక్యాంటీన్లలో సౌకర్యాలపై ప్రజల నుండి అభిప్రాయం తెలుసుకోండి

- అక్షయ పాత్ర సిబ్బందికి నగర కమిషనర్ ఆదేశాలు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

అన్నక్యాంటీన్లలో ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ లపై అవగాహన కల్గించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ శుక్రవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో అందించే ఆహారంపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా క్యూఆర్ కోడ్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సదరు క్యూఅర కోడ్ స్కాన్ ద్వారా ప్రజలు ఇస్తున్న అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సదరు అభిప్రాయాల మేరకే ఇప్పటికే ఆహార సమయంలోబ్ మార్పులు కూడా చేయడం జరిగిందని తెలిపారు., అక్షయ పాత్ర సిబ్బంది తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ పై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు.

## పీఎం కిసాన్ కొరకు రైతులు సరైన పత్రాలు అందించాలి



నూజెండ్ల మేజర్ న్యూస్ :- గ్రామ రైతులు కొరకు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద రైతు ఖాతా నందు 20 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుంది. మండలంలోని అయినవోలు గ్రామం రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు మణికంఠ మాట్లాడుతూ రైతు లందరూ గుర్తుంచుకొని క్రింద తెలిపిన జిరాక్స్ లను తీసుకొని రైతు సేవా కేంద్ర సిబ్బంది ని సంప్రదించగలరని కోరారు. ఆధార్ కార్డు, రైతు పొలం యొక్క 1బి,పొలం పాస్ బుక్, రేషన్ కార్డు, బ్యాంకు పాసుబుక్ తీసుకొని రైతు సేవా కేంద్రం దగ్గరకు రావలె ను అని గ్రామ వ్యవసాయ సహాయకులు మణికంఠ తెలిపారు.

## వడ్డేంగుంట తిరుణాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ జీవి మక్కెన



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం వడ్డేగుంట గ్రామంలో పోలేరమ్మ, పాతపాటేశ్వరి అమ్మవార్ల తిరుణాల సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు స్వామివార్లను దర్శించుకున్నారు.ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంపీపీ షేక్ జబీన్




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు పాడు గ్రామంలో గల మండల పరిషత్ పాఠశాల ను శుక్రవారం ఎంపీపీ షేక్ జబీన్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. గ్రామంలోని దళితవాడ, ఊర బావి. సెంటర్ ఉర్దూ పాఠశాలలు. శిథిలావస్థకు చేరడంతో పాఠశాలలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాలల స్థానంలో కొత్తగా పాఠశాల నిర్మాణం చేపట్టాలని ఎంపీపీని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు నాయకులు వాసిరెడ్డి శ్రీనివాసరావు ఎంపీటీసీ సభ్యులు కొప్పుల మధుబాబు, కే .జస్వంత్ , ఇజ్జ గాని వీర శంకర్, శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## భారత్ మాతా కి జై

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

ఈస్ట్ కొత్త పేట శివాలయం , మస్తానయ్య దర్గా అనంతరం గన్ హాల్ చర్చి నందు ఆపరేషన్ సింధూర్ 2.0 యుద్ధ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మన సైన్యం, మన దేశ ప్రజలు మన ప్రధాని నరేంద్ర మోడీ , అమిత్ షా , రాజనాథ్ సింగ్ అందరు సురక్షితంగా, మనకు విజయం సిద్ధించాలని చనిపోయిన దేశప్రజల, సైనికుల ఆత్మ శాంతి కోసం గుంటూరు ఈస్ట్ కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు డాక్టర్ శనక్కాయల అరుణ బీజేపీ నాయకులు సురేష్ కుమార్ జైన్ , షేక్ రఫీ మండల అధ్యక్షులు మలిశెట్టి పవన్ కుమార్, రామ కృష్ణ, పోకల పురుషోత్తం, శ్రీనివాస్, మండల బీజేపీ నాయకులు దేసు సత్యనారాయణ, దేవిశెట్టి బాబు రావు, మైలవరపు ప్రవీణ్, జనసేన 6 వ వార్డ్ ఉపాధ్యక్షులు శనక్కాయల శివ రామ హైమావతి తదితరులు మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## ప్రమాణ స్వీకారం చేయకుండానే అధికార చేలాయింపా..?

**ప్రభుత్వ అధికారిక ముద్ర (జీవో) లేకుండానే దర్పమా ?**

**సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ లో విచిత్ర పరిస్థితి..**

**ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి ఆక్షేపణ..**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారిక ముద్ర (జీవో) లేకుండానే దర్పమా.. పెళ్లి కాకుండానే కాపురం ఎలా చేస్తారు. సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ లో ఏమిటి ఈ విచిత్ర పరిస్థితి.. అంటూ ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు ఆక్షేపించారు. శుక్రవా రం ఆయన విలేక రులతో మాట్లాడుతూ సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ పాలకవర్గ జీవో ఇంకా రాలేదని సమాచారం ఉందని, జీవో రాకుండానే అభినందన సభ పెట్టారు. సరేనని సరిపెట్టుకున్నా, ప్రమాణ స్వీకారం కూడా చేయకుండా అప్పుడే చైర్-పర్సన్ అయినట్లుగా మార్కెట్ యార్డులో దశాబ్దాలుగా ఉన్న రైతుబజార్ కి నష్టం వచ్చేలా గేట్లు ఎలా పెడతారు..అని ఆయన ప్రశ్నించారు. అసలు మీకున్న అధికారం ఏంటని అడిగితే తల ఎక్కడ పెట్టుకో వాలి. పెళ్లి కాకుండానే కాపురం చేస్తున్నట్లుగా అసహ్యంగా, అభ్యంతరకరంగా ఉందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ముందు జీవో తెచ్చుకుని, ప్రమాణస్వీకారం చేసి అప్పుడు అధికారం చలాయిస్తే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అప్పుడే చైర్-పర్సన్ అయిపోయినట్లుగా నేం బోర్డులు రాయించుకోవడం, చైర్-పర్సన్ కుర్చీలో కూర్చోవడం, తగుదునమ్మా అంటూ శాలు వాలు కప్పించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. అది కూడా చైర్-పర్సన్ కి బదులు ఆమె భర్త చేయడం ఇంకా ఆక్షేపణీయంగా ఉంది. స్థానిక శాసన సభ్యులు, పెద్దలు కన్నా లక్ష్మీనారా యణ ఇటువంటి విషయాలను తేలిగ్గా తీసుకోకుండా, తగు జాగ్రత్తలు తీసుకుని కూటమి ప్రభుత్వ ఔన్నత్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నానని కొమ్మిశెట్టి అన్నారు.

## కొత్త పుల్లారెడ్డిగూడెంలో భారీ కార్డెన్ సర్చ్



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** గుంటూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూచనల మేరకు, నవోదయం 2. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్త పుల్లారెడ్డిగూడెంలో పెద్దఎత్తున కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సోదాల్లో ఈ ఎన్ ఫ్ టి బృందం, ఎస్టిఎఫ్ గుంటూరు, నరసరావుపేట, మాచర్ల, గురజాల, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, ఈపూరు ఎస్ హెచ్ ఓ బృందాలు పాల్గొన్నాయి. ఇవన్నీ డిఎస్పీ పర్యవేక్షణలో కొనసాగాయి.

## పండ్ల తోటలు పెంచేందుకు ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**- ఉద్యానవన శాఖ అధికారి వై మోహన్**

పిడుగురాళ్ళ మేజర్ న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరుతో పండ్ల తోటల పెంపకం చేపట్టనున్నామని, మండలంలో ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖలో దరఖాస్తు చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి వై మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టనున్నామని, ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖలో దరఖాస్తు చేసుకో వాలని ఉద్యాన శాఖ అధికారి వై మోహన్ కోరారు.



## పరిశోధనలపై జాతీయ స్థాయి సదస్సు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:** వడ్డేశ్వరం కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయం బీసీఏ, యంసీఏ విభాగాలు సంయుక్తంగా నిర్వహిం చిన "కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బహుళ శాఖా పరిశోధనలపై జాతీయ స్థాయి సదస్సు" ని సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే . సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పీ . సురేష్ వర్మ , గౌరవ అతిథిగా యెన్ ఐ టీ, వరంగల్ ఆచార్యులు ఈ.సురేష్ బాబులు విచ్చేసారు. ఈ కార్యక్రమం లో వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎం సీ ఏ విభాగ అధిపతి కిరణ్ , బీసీఏ విభాగ అధిపతి భగవాన్, సదస్సు కోఆర్డినేటర్స్ కిరణ కుమార్ , వెంకటేశ్వర రావు, అధ్యాపకులు రామకృష్ణ, కిరణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యం విజయాన్ని కాంక్షిస్తూ హెూమాలు

**-గోమాతలకు శ్రీమంతం వేడుక**





**మంగళగిరి, మేజర్ న్యూస్:** భారత సైనికుల విజయాన్ని ఆకాంక్షిస్తూ మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం గోమాత-గోశాలలో రాష్ట్ర బీజేపీ మీడియా ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ పాతూరి నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం గోవులకు శ్రీమంతం వేడుక, గోపారాయణం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి హెూమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. మూడు గోమాతలకు సీమంతం, దంపతీ పూజ నిర్వహించారు. గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, శ్రీమతి రాధిక దంపతులు పూజలు జరిపారు. మందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. భారత సైన్యం ప్రస్తుతం విజయం సాధించిందని, మరల విజయం సాధించాలని భగవంతుడు సైన్యం కు ఆయురారో గ్యాలు కలిగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జవ్వాది అమ్మయ్య చౌదరి, జి సాంబశివ రావు, వాసం శ్రీనివాసరావు, మునగాల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు అన్నే శరత్, గద్దిపాటి సాంబశివరావు, చల్లపల్లి కిరణ్, యేళ్ల ప్రవీణ్, జవ్వాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఈనెల 14న శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

## -నేటి నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు -ఈనెల 12న స్వామి వారి గ్రామోత్సవం


**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం ఈనెల 14వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ, జీవధ్వజ, విమాన శిఖర ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ఈనెల 10వ తేదీ నుంచి ఈనెల 14వ తేదీ వరకూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిష్టా అధ్వర్యులు రొంపిచర్ల వెంకట సత్యనారాయణా చార్యులు(అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, టీటీడీ) ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని తెలిపారు. పూజాది కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 10వ తేదీ శనివారం సాయంత్రం ఏడు గంటలకు భగవత్ ప్రార్థన, విష్వక్సేనారాధనం, పుణ్యాహం, ఆచార్యా దివరణ, దీక్షా చరణం, అఖండ దీపారాధన, మృత్సం గ్రహణ, భూదేవి ఆరాధన, అంకురారోపణం, హారతి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటలకు విష్వక్సేనారాధనం, పుణ్యాహం,పంచగవ్య ఆరాధన, వాస్తు పూజ, అగ్ని ప్రతిష్టాపన, అకల్మష హోమం, పంచగవ్య ప్రాసన, వాస్తు శుద్ధి, పర్యగ్నీకరణం, బింబసుద్యర్థం, నవకలశ స్నపన, పంచగవ్యాధి వాసం, అధివాసాంగ హోమం హారతి, ప్రధానాగ్ని ప్రణయనం పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీ సోమవారం ఉదయం ఏడు గంటలకు విష్వక్సేనారాధనం, పుణ్యాహం, ప్రాతస్సవనం, చతుర్ధశ కలశ స్నపన, క్షీరాధివాసం అధివాసాంగ హోమం, కుంభాభి మర్మనం, ఉక్త హోమాదులు, నివేదన, హారతి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు సపరివార సమేతంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి గ్రామోత్సవం, సాయంత్రం ఆరు గంటలకు సాయం సవనం, కుంభాభి మర్మనం, మూలమస్త్ర హోమాదులు, సర్వ దైవత్య హోమం, మహర్షి వేదన హారతి పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 13వ తేదీ మంగళవారం ఉదయం ఏడు గంటలకు మంగళవాద్యములు,



విష్వక్సేనారాధనం, పుణ్యాహం,ప్రాతస్సవనం,నవకలశ స్నపన, ఉక్తహోమాధ్యులు, జలాధివాస పూర్వ హోమం, పాయస హోమం, సంతానార్థులకు పాయస ప్రదానం, కుంభాభిమర్మనం, మహర్షి వేదన హారతి, ప్రభూత బలి ప్రధానం, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేరోజు సాయంత్రం ఆరు గంటలకు మంగళవాద్యఘోష, సాయం సవనం, శయనాధవాసం, పుష్పాధివాసం, పంచతల్పయుత శ్రీ స్వామి వారి శయనమహోత్సవం, ధాన్యాధివాసం, హౌత్రప్రశంసనం, సర్వదేవతాహ్వానం, బిల్వదళ, బిల్వ ఫల, పాలాశ పుష్ప, తిలగుడ, పద్మపుష్ప, పిష్టాదియుత మహా శాంతి హోమం, మహర్షి వేదన హారతి పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 14వ తేదీ బుధవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతం మంగళవాద్యయుత దేవోత్థాపన, విష్వక్సేనారాధనం, పుణ్యాహం, ప్రాతస్సవనం, రత్నన్యాస, దాతున్యాస, యంత్ర స్థాపన, ఉదయం 6:40లకు శ్రీ స్వామి వారు ద్వారా పాలక, ఒంటె వాహన, జీవ, ధ్వజ, విమాన శిఖరాది పీఠారోహణం, పీఠ బంధనం, కళాన్యాసం, ప్రధమార్చన మహర్షి వేదన, దృష్టి కుంభం, ధేను దర్శనం, కన్యా బ్రహ్మణ నవధ్యాన దర్శనం, శ్రీ స్వామివారి దివ్య మంగళ విగ్రహ దర్శనం, ఆచార్య సన్మానం మహా పూర్ణాహుతి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని



గుంటూరు మేజర్ న్యూస్ :

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ "ముప్పన వెంకటేశ్వర్లు - అది మహాలక్ష్మి" ల ఏకైక కుమారుడు వివాహ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుంటూరు లోని బండ్లముడి గార్డెన్స్ నందు వివాహ వేడుకల్లో నూతన వధూవరులు "అఖిల్ గోపినాధ్ - లావణ్య" లను యరపతినేని ఆశీర్వదించారు.

ఆయనతోపాటు యువ నాయకుడు యరపతినేని నిఖిల్ ఉన్నారు.

# అమర జవాన్ కు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళి



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

ఉగ్రమూకలపై భారత్ జరుపుతున్న పోరులో ఏపీ సత్యసాయి జిల్లా కళ్లితాండ గ్రామానికి చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నేతలు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచిపోసిస్తూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్న పాక్ పీచమణచాలని, దీనికి ప్రధాని మోదీకి యావత్ భారతావని అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు,యువనాయకులు లోకేష్ బాబు కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతుతెలిపారన్నారు. ఉగ్రవాదంపై ఎటువంటి చర్యలు చేపట్టినా ప్రతి పౌరుడు మద్దతు తెలిపాలని కోరారు. ఉగ్ర వాదులపై పోరాడుతూ.. వీరమరణం పొందిన మురళీ నాయక్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం, టీడీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారూనాయక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన మురళి నాయక్ ఘన నివాళి

**- ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్**




గుంటూరు మేజర్ న్యూస్: పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ ఎం మురళి నాయక్ చిత్రపటానికి ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ నివాళులు అర్పించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం వారి కార్యాలయంలో దేశం కోసం వీర మరణం పొందిన మురళి నాయక్ కు జోహార్లు అర్పిస్తూ సంతాపాన్ని తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నగర కార్యదర్శి ప్రణీత్, అజయ్, వెంకట్, డేవిడ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు, కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి

**- రైతు, కార్మిక సంఘాలు పిలుపు**




గుంటూరు మేజర్ న్యూస్ : శుక్రవారం పిఎల్ రావు భవన్లో రైతు, కార్మిక సంఘాల సమావేశం మరియు విలేకరులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు జిల్లా నాయకులు కంచుమాటి అజయ్, పచ్చల శివాజీ, పాశం రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈమని అప్పారావు, మన్నవ హరిప్రసాద్ , నాయకులు దండా లక్ష్మి నారాయణ, మేడా హనుమంతురావు,ఎ. అరుణ్ కుమార్, బి. లక్ష్మణరావు, యన్. వేణుగోపాల్ రావు, నాగమల్లేశ్వర రావు, బొట్ల రామకృష్ణ ,కంజుల విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశ తీర్మానం తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంపై జీవనం కొనసాగిస్తూ, ఆహార పంటలు ఉత్పత్తి చేస్తున్న రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి విధంగా రకరకాల చట్టాలు తీసుకొచ్చింది. దీని వలన రైతులు పండించిన పంటలకు మద్దతు, గిట్టుబాటు ధర లేక దివాలా పరిస్థితిలో ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను రైతు ,కౌలు రైతు ,వ్యవసాయ కార్మికులు , కార్మికులు, అన్ని రంగాల ప్రభుత్వ రంగ సంస్థలు ఈ సమ్మె ను జయప్రదం చేయవలసిందిగా కోరారు.






# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడి
- మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేయాలనే లక్ష్యంతో దేశంలోనే ప్రముఖమైన 48 కంపెనీల ద్వారా మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ కోరారు. శుక్రవారం స్థానిక మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ , ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు , ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ క్రొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత జూన్ మాసం నుండి మార్చి వరకు 30 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాదాపు 150 కంపెనీల ద్వారా 1536 మందికి ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. ఈ రోజు ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో 48 కంపెనీలు 1426 ఉద్యోగాలు కల్పిస్తాయన్నారు. విజయవాడ , గుంటూరు ప్రాంతాలతో పాటు హైదరాబాదు , బెంగుళూరు నగరాలకు కూడా ఈ జాబ్ మేళా లో ఎంపిక అయ్యే అభ్యర్డులు విధులు నిర్వహించాల్సి వుంటుందని తెలిపారు. ఒకే ప్రాంతంలో వివిధ కంపెనీలు జాబ్ మేళా నిర్వహించడంతో తమకు ఇష్టమైన కంపెనీల ఇంటర్వ్యూ లకు హాజరయ్యే అవకాశం వుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు పొందిన వారి రిటెన్షన్ అనేది తక్కువగా వున్నట్లు గమనించడమైందన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువత వారు చేస్తున్న విధుల్లో అనుభవాన్ని సంపాదించి అంతకంటే మెరుగైన జాబ్ దొరికినపుడు వెళ్లవచ్చని తెలిపారు. నేటి తరంలో ఏ కంపెనీలలోనైనా ఉద్యోగం పొందాలంటే ముందుగా వారికి గత అనుభవాన్ని పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని , ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జాబ్ మేళా లో ఉద్యోగాలు పొందిన యువత నిలకడగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ మెగా జాబ్ మేళా ఏర్పాటుకు సహకరించిన మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ విద్యా సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ , ఐటి శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ ఆశయాల మేరకు 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో పరిశ్రమలను తీసుకువస్తూనే ఇప్పటి వరకు దాదాపు 5 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వివిధ కంపెనీలను పిలిచి నిరుద్యోగ యువతకు జాబ్స్ కల్పిస్తున్నామన్నారు. ఈ రోజు జరిగిన మెగా జాబ్ మేళా లో 48 కంపెనీలు పాల్గొంటున్నాయని , తద్వారా 1426 మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ జాబ్ మేళాలో 2500 మంది పై చిలుకు రిజిస్టర్ అయ్యారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో త్రికరణ శుద్ధిగా పని చేస్తున్నామన్నారు. ఈ రోజు ఎవరైతే సెలెక్ట్ కాకపోతే వారికి కంపెనీలు కోరిన విధంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా అప్గ్రడేషన్ చేసి జాబ్స్ కల్పిస్తామన్నారు. బయట ప్రాంతాలకు ఎంపికయ్యే యువతకు భాష , భోజనం , నివాసం వంటి ఇబ్బందులు కలగకుండా వారికి అక్కడ సహకరించే విధంగా సమిష్టిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కంపెనీలకు అవసరమైన నైపుణ్యాన్ని గుర్తించి ఆ మేరకు కాలేజీ విద్యార్డులకు శిక్షణ కల్పించి ప్రణాళికాబద్దంగా వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఒకసారి ఇంటర్వ్యూ కు హాజరైతే వారికి జాబ్ ఇప్పించే వరకు బాధ్యత తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల మందికి ఉద్యోగ కల్పన చేయాలనే సంకల్పంతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగ కల్పనకు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకే చోట అనేక కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొంటున్నందున నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పొందే ఒక మంచి చక్కని అవకాశం అన్నారు. నిరుద్యోగ యువత ఖాళీగా వుండకుండా ఉద్యోగాల్లో చేరి రాణించాలన్నారు. ఈ రోజు ఈ మెగా జాబ్ మేళాలో 48 కంపెనీల ద్వారా 1426 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడడం జరుగుతుందన్నారు. ఇది ఒక అద్భుతమైన కార్యక్రమం , దీన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారి సంజీవ రావు , జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మీ, డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ దుర్గాబాయి , ప్రత్తిపాడు తహశీల్దార్ దరియావలి , మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ పెరుమాళ్లు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

మీ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు<br>సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి<br>సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి రిపోర్టర్<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | ఎస్.కె.రఫీ<br>చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 99493352147 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 800079075 | వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్<br>గుంటూరు సిటీ రిపోర్టర్<br>సెల్ : 8125309319 | పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | జి.బాలాజీ<br>తాడికొండ రిపోర్టర్<br>సెల్ : 9603424824 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 7396234032 | డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.